# ఆవులు, గేదెల ప్రజననం

1. పాల ఉత్పత్తిని పెంచడం కోసం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమం?

జ. 'ఆపరేషన్ ఫ్లడ్' లేదా 'వైట్ రెవల్యూషన్'

2. ఎక్కువ పాలనిచ్చే జాతి ఆవులకు ఉదాహరణ?

జ. జెర్సి, హోలిస్టిన్

3. ఒకే జీవికి చెందిన రెండు జాతుల మధ్య జరిగే సంపర్కాన్ని ఏమంటారు?

జ. సంకర ప్రజననం లేదా బాహ్య ప్రజననం

4. ఆవులు, గేదెల సంకరణ పద్ధతులు?

జ. రెండు

5. సంపర్కానికి సరైన శారీరక స్థితిలో ఉండటాన్ని ఏమంటారు?

జ. ఎద

6. ఆవు తన జీవిత కాలంలో ఎన్ని దూడలను ఉత్పత్తి చేస్తుంది?

జ. 8 నుంచి 10

7. మేలు జాతి జంతువుల ఉత్పత్తి కోసం ఉపయోగించే పద్ధతులు?

జ. కృత్రిమ గర్భధారణం, సూపర్ ఓవ్యులేషన్, పిండ మార్పిడి విధానం

8. ఎద్దుల నుంచి సేకరించిన శుక్రాన్ని ఏ ద్రావణంలో నిల్వ చేస్తారు?

జ. నత్రజని ద్రావణం

9. ఎద్దుల నుంచి సేకరించిన శుక్రాన్ని ఏ ఉష్ణోగ్రత వద్ద గడ్డ కట్టించి నిల్వ చేస్తారు?

జ. –196 డిగ్రీల సెంటిగ్రేడ్

10. ఎద్దుల నుంచి సేకరించిన శుక్రంలోని కణాలు ఎంతకాలం చైతన్యవంతగా ఉంటాయి?

జ. 10 నుంచి 12 ఏళ్లు

11. ఆవులు ఎక్కువ సంఖ్యలో అండాలను ఉత్పత్తి చేయడానికి ఏ హార్మోన్ ఎక్కిస్తారు?

జ. సీరమ్ గొనాడోట్రాపిన్

12. సీరమ్ గొనాడోట్రాపిన్ ఏ జంతువు రక్తం నుంచి తయారు చేస్తారు?

జ. గర్భంతోఉన్న ఆడ గుర్రాల రక్తం నుంచి

13. సూపర్ ఓవ్యులేషన్ అంటే?

జ. ఒకటి కంటే ఎక్కువ అండాలను విడుదల చేయడం

14. పిండమార్పిడి పద్ధతి ద్వారా ఓ ఏడాది ఆవు సంతానం?

జ. 4 లేదా 5 దూడలు

15. మన దేశంలో ఎన్ని రకాల గేదె జాతులున్నాయి?

జ. 7

16. ఎక్కువ పాలనిచ్చే గేదె జాతి?

జ. ముర్రాజాతి

17. ముర్రాజాతి గేదెలు రోజుకు ఎన్ని లీటర్ల పాలు ఇస్తాయి?

జ. 8

18. మన దేశ శీతోష్ణ పరిస్థితులను తట్టుకునే ఆవుల జాతి?

జ. సంకర జాతి

19. సీరమ్ గొనాడో ట్రాపిన్ చేసే పని?

జ. అండోత్పత్తి

20. చేపల్లో శ్వాసక్రియ వేటి ద్వారా జరుగుతుంది?

జ. మొప్పలు

SAKSHI